గొప్ప ఆదాయము పొందుటకు మంచి తరుణము

త్వరపడుడు! త్వరపడుడు!!

# ఆంధ్రపిక్చెర్సు కార్పొరేషన్

(లిమిటెడ్)

హెడ్డాఫీసు :- 1 లైను, అరండల్ పేట, గుంటూరు

మూలధనము 500000

షేరు 1-కి రూ. 50-0-0

1. పై కార్పొరేషన్‌వారివల్ల ఆంధ్రదేశములో బెజవాడ సమీపమున కృష్ణానదీతీరమందు చలనచిత్ర నిర్మాణాగారం (అనగా ఫిలిం స్టుడియో) నిర్మించుట.

2. చలనచిత్రములు తీయుట.

3. తయారు కాబడిన చలనచిత్రములను ప్రదర్శించుటకు టూరింగుటెంట్లు ఏర్పాటు చేయుట.

4. యితర కంపెనీవారిచే తయారు అయిన చలనచిత్రములను తెప్పించి ప్రదర్శనము వకు యెక్జిబిటర్లకు సప్లయిచేయుట.

పలువిధములైన సినిమా సంబంధమైన వ్యాపారములు చేయుట.

సంగీత నటీనటులను ప్రావీణతను అభివృద్ధిలోకి తెచ్చుట.

5. ప్రస్తుతము తయారు చేయబోవు దాస్యవిముక్తి-నవతిపోరు, గర్భవతి అను సాంఘిక, పౌరాణిక చిత్రములలో నటించుటకు సంగీత, సాహిత్య విద్యా నిపుణతలు గలిగిన అనుభవముగల నటీనటులు యీ క్రింది చిరునామాకు 15-9-47 తేదిలోగా యోగ్యతాపత్రములు ఛాయాచిత్రములతో దరఖాస్తులు పంపుకొనవలెను. ఆపైనవచ్చు దరఖాస్తులు తీసుకొన బడవు.

కార్పొరేషన్ తరఫున మద్రాసు, నెల్లూరు, రాజమండ్రి, వైజాగ్, కడప, కర్నూలు బళ్లారి, హైదరాబాద్ వగైరాచోట్ల బ్రాంచిలు స్థాపించబడును. మంచి అనుభవముగల బ్రాంచి మేనేజర్లు, యేజంట్లుగా పనిచేయుటకు 15-9-47 తేది లోగా తమ యొక్క యోగ్యతాపత్రము లతో పై ఆఫీసుకు అందచేయవలెను. బ్రాంచి మేనేజర్లకు నెల 1-కి 250 రూపాయల జీతము యివ్వబడును. వివరములకు వ్రాసిన అగ్రిమెంటు షరతులు తెలుపబడును. యేజంట్లకు నెల 1-కి రూ. 62-8-0 జీతము యివ్వబడును

—మ్యానేజింగ్ డైరెక్టరు.






# నేతాజీ ఆమ్లా హేరాయిల్

శీతల పరిమళమును కలిగివుండును.

★

వనమూలికలచే తయారుకాబడినదని గ్యారంటీ యివ్వబడినది.

శిరోజములను వృద్ధిచేసి నల్లపరచుటలో సాటిలేనిది,

రెండవసారి వాడుటకు మిమ్ములను నిర్బంధించి వాడునట్లు చేయును.

పోస్టేజి ప్రత్యేకము. * వెల సీసా 1కి 1-8-0

శ్రీ కృష్ణా సోపువర్క్సు (రిజిష్టర్డు) బెజవాడ.



## వెంకటగిరి హ్యాండ్‌లూమ్ & సిల్కుహాల్

ట్రంకురోడ్డు—నెల్లూరు

★

ప్రఖ్యాతిగాంచిన జరీ గ్యారంటీ

నేతచీరలు—సిల్కులు

ధరలు సరసము



## శాస్త్రీయమైన భృంగామలకతైలం



కల్పాశ్రమము :: నెల్లూరు



# ది న్యూఇండియా అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

హెడాఫీసు : బొంబాయి

## అన్ని జీవితభీమా, నౌకా, ప్రమాద భీమావ్యాపారాలు నిర్వహిస్తారు

ఛేర్మెన్ : ఎ. డి. షరాఫ్ ★ వైస్‌ఛేర్మెన్ : జె. ఆర్. డి. టాటా

జీవితభీమా వ్యాపార సంఖ్యలు

| | | |
|---|---|---|
| 1946 లో | కొత్తవ్యాపారం .... .... | 12 కోట్లకుపైగా |
| 1946 లో | అమలువరకు మొత్తం వ్యాపారం .... | 38 కోట్లకుపైగా |
| 1946 లో | సంవత్సరం ప్రీమియం .... .... | 56 లక్షలకుపైగా |
| 1946 లో | రెన్యూవల్ ప్రీమియం .... .... | 1 కోటికిపైగా |

ఆర్థిక సంఖ్యలు

| | |
|---|---|
| పెయిడ్ అప్‌క్యాపిటల్ .... .... | 71,21,055 |
| మొత్తం నిధులు .... .... .... | 8 కోట్లకుపైగా |
| మొత్తం ఆస్తులు .... .... .... .... | 10 కోట్లకుపైగా |

భీమాచేయడానికిగాని, ప్రాతినిధ్యం వహించడానికిగాని, సర్వోత్తమమైన భారతీయకంపెనీ

ఈ క్రిందివిలాసానికి వ్రాయండి

వై. బి. రెడ్డి,
సెక్రిటరి
సబ్ ఆఫీసు—నెల్లూరు.

కె. గణపతి,
బ్రాంచిమేనేజరు,
వస్టులైన్ బీచ్—మద్రాసు.

# గ్రంథసమీక్ష

—తెనాలిరామ.

## తెనాలిరామ

గ్రంథకర్త: శ్రీ ఏ. యస్. పంచాపకేశయ్యర్. ప్రచురణ: ది ఆలెయన్స్ కంపెనీ, మైలాపూర్, మద్రాసు 4. వెల 2-0-0 ప్రతులకు పై కంపెనీవారికి వ్రాయాలి.

ప్రాచీన భారత ప్రముఖ చక్రవర్తులలో చెప్పదగిన వారిలో ఆంధ్రసార్వభౌముడు శ్రీ కృష్ణదేవరాయలు. కలమూ, కత్తి రెండూ ఒకే తూకం తూగేయి ఆ మహారాజు జీవితంపేర. భారతాంబరావ ఇటునుంచి అటు దాక తెలుగుతెంగాణ్యంబనే రాజచక్రం త్రిప్పిన. అష్టదిగ్గజాలు అతనిఆస్థానమలోనివారే. యీ అష్టదిగ్గజాలలో ఎక్కువ ప్రసిద్ధికెక్కి యీవర్తమాన భారతంలోనూ ప్రతియింటా ప్రతినోటా సంస్మరింపబడుతూన్న ప్రాచీన పండితకవి తెనాలిరాముడు. ఆమహానుభావుని చరిత్రనే ఇంగ్లీషుభాషలో యీగ్రంథకర్త రచించారు.

"తెనాలిరామలింగడెవరు? తెనాలిరామకృష్ణుడెవరు?" అని తర్కాంతో ప్రారంభమవ్వడం చెట్టు ముందా? విత్తుముందా అని అనవసరంగా తలబాదుకోవడమే అవుతుంది. తర్కానికి సత్యం ఒకొక్కప్పుడు లొంగిపోతూనేవుంటుంది. అది మనకు అశింరక్కారం. ఈ వాదభేదమేదన ప్రత్యక్షంగా ఈ పుస్తకంలో కనిపించకపోయినా అస్పష్టంగా గ్రంథకర్త హృదయంలో తెరచాటుగా గోచరిస్తూంది. తెనాలిరామకృష్ణుడు ఒక్కడేనని మనం బాగానమ్మితే వచ్చేనష్టం రావడం లేమివుంటుంది? కవి, పండితుడు, తర్కప్రవీణుడువైన రామకృష్ణుడు కృష్ణదేవరాయలవారి ఆస్థానంలో వుండేవాడు. ఆయన తర్కం, హాస్యప్రధానంగా, చల్లగా, నాగరికంగా జరిగిపోవడంవల్ల ఆయనకథలు చెప్పుకొనే సామాన్యప్రజ దృష్టిలో ఆయన హాస్యగాడుగా పరిగణింపబడ్డాడేకాని రాయలఆస్థానంలో హాస్యాస్పద్మా కేతం యిచ్చి నిర్ణయించబడిన జీతగాడుకాడు తెనాలిరాముడు. ఆయన రచించిన పాండురంగమాహాత్మ్యం వాఙ్మయ సముద్రాన్నంతా కడుపులో యింకించుకున్న ఉత్తమప్రౌఢగ్రంథమని తెలుగుపండితులైన ప్రతివారూ ఒప్పుకుంటారు. పైవారి పాండిత్యాలూ, అన్యాయాలూ, అక్రమాలూ సహించుకోలేనంత స్వతంత్రుడతను. అందుకే పరిశతర్కంతో హాస్యపూర్వకంగా వాటినెదుర్కొని అప్పటికప్పుడు రాయల్ని పరిదిద్దుతూండేవాడు. గ్రంథకర్త తెనాలిరాముణ్ణి రాయల ఆస్థానంలోని "జెస్టర్" అని నిర్ణయించుకొని వ్రాయడం ఆ పండితకవీశ్వరుణ్ణి కొంచెం చులకనగా చూచినట్లవుతుందేమోఅని అనుమానిస్తున్నాను. తెనాలిరాముని పాండిత్యాన్నిగూర్చి, పండితుల్లో వాసికెక్కిన గాథల్నిగూర్చి, కవితానైపుణిని గూర్చి కథల్లో ఎక్కడా ప్రసక్తిరాలేదు. గ్రంథకర్తకు ఆంధ్రభాష తెలియకపోవడమో, ఆ కవుల రచనలు చదవకపోవడమో దీనికి కారణాలుగా కనిపిస్తున్నాయి. తెలుగుదేశంలో 1, 2, 3 తరగతుల బడిపిల్లల వాచకాలలో సర్వసాధారణంగా కనిపించే చిన్నచిన్న కథలే యిందులో కనిపిస్తున్నవి. అతన్నిగురించిన పెద్దకథలు కొంతమందికితెలియనివి చాలావున్నాయి. అవన్నీ చేకరించివుంటే చాలా బాగుండేది. యిందులో మనప్రసక్తమైనలోపం తెనాలిరాముడుకవిగా కనిపించకపోవడమే. అందువల్లనే ఈగ్రంథంలో అతని జీవితచరిత్ర అస్పష్టంగా ముగిసినట్లు కనిపిస్తోంది. ఎవరో ఒక పండితుడువచ్చి వాదానికి రమ్మన్నంతమాత్రాన మేంవాదించలేం అని వెనక్కితగ్గేంత పరిస్థితిలో వుండలేదు అష్టదిగ్గజాలు. 'Scholar Floored' అనేకథలో కవులందరిచేతా పిరికివాళ్లు వలికించాడు గ్రంథకర్త. ఇది ఎక్కడా వినలేదు. ఆ కథలో అల్లసాని పెద్దన రాయలవారితో "నేను నా సంస్కృతంలో ఎక్కువగా పాశ్చాత్యశబ్దాల్ని వాడతాను" అంటాడు ఇది అపహాస్యంఅని అస్మదాదుల అభిప్రాయం. పెద్దన్న ఎప్పుడూ సంస్కృతకావ్యం వ్రాయలేదు. ఒకవేళ వ్రాసివుండినా మనుచరిత్రలో మనకుకనిపించిన సంస్కృత శబ్దాంబరమే "బార్బరిక్" గాలేదు. నవద్వీపపండితుల్ని నిరామయంగా తర్కంలో అష్టదిగ్గజాలు ఓడించినట్లు వారి చరిత్రాధారాలున్నాయి. అలాంటప్పుడు వంగదేశీయుడు వాన్ని అంటువాడిచేత "This Bengali fellow is strong in grammer & logic" అనిపించడం సంభావ్యంగాలేదు. గ్రంథకర్త ఆంధ్రంలో కూడా పరిశ్రమచేసి యీరచన సాగించివుంటే బాగా వుండేదేమో. మొత్తానికి యీ భారతాంధ్రకవిని తన మనోజ్ఞమైన ఆంగ్లవాఙ్మయంద్వారా యీ గ్రంథకర్త ప్రపంచానికి పరిచయంచేయడం ఆంధ్రులేకాదు - అఖిలభారతం అభినందింపతగ్గ సాహసకార్యం.

## శ్రీ త్యాగరాజస్వామి

గ్రంథకర్త: కె. యం. కృష్ణమూర్తి అడ్వకేట్ నెల్లూరు. ప్రతులకు గ్రంథకర్తకే వ్రాయాలి.

భారతదేశానికి కర్ణాటక సంగీతవిషయంలో పేరు పెట్టిన గాయకకవి శ్రీ త్యాగరాజస్వామి. పొట్టకూటికొరకు తమిళదేశానికి వెళ్ళిన తెలుగుకుటుంబంలో పుట్టిన త్యాగరాజస్వామి తమ కీర్తనల్ని తెలుగులోనే రచించారు. అందులోనూ తెలుగుభాష అజంతభాష కావడంవల్ల సంగీతస్వరాలను బాగా కౌగిలించుకొంది. త్యాగరాజరచించిన కీర్తనల్లో ముఖ్యమైన వాటికి యీ గ్రంథంలో ఇంగ్లీషునా తెలుగునా వివరణం జరిగింది. కీర్తనలోని అభిప్రాయాలను స్పష్టీకరించడానికి యీ గ్రంథకర్తవారిని ఆంగ్లశబ్దాలు మనోహరంగా వున్నాయి. అనేక కీర్తనలు యిందులో రాగ, తాళ, స్వరాలు వివరంగా యివ్వబడి వున్నాయి. కర్ణాటక సంగీతానికి యీగ్రంథం యెంతో చిత సేవచేస్తుందని ఆశ.

## కాంగ్రెసు ప్రచార పాటలు

గ్రంథకర్త శ్రీ కొమాండూరు పార్థసారథి అయ్యంగార్. కౌశికాశ్రమం, రంగనాయకులపేట, నెల్లూరు. వెల: 0-8-0 ప్రతులకు గ్రంథకర్తకే వ్రాయాలి.

ఇందులో మద్యపానబహిష్కారానికి పల్లెల్లో ముఖ్యంగా గ్రామసుల్లో ఉద్బోధం కలిగించేదానికి అనువుగా ఎన్నో కీర్తనలు రచించబడ్డవి అవన్నీ హృదయంగమంగా. మనోరంజకంగా జాతీయమైన అచ్చ తెలుగు పదాలతో రాణిస్తున్నాయి. ఆశయం పవిత్రం. మద్యపాన నిషేధంకోసమూ, కాంగ్రెసుసంస్థ ఆశయప్రచారంకోసమూ గ్రంథకర్త చిన్న ప్రయత్నించారు. పెద్దపెద్ద దావాలూ, పాండిత్యంలోని పెద్దపెద్దమాటలూ అర్థంకాక తంటాలుపడే జానపదులకు యీ గేయాలు అత్యంతోపయుక్తంగావున్నాయి కాని, రామాయణగేయాలు పుస్తకంలోకని అనేక పద్యతను బొదిర్చాన్ని చెడగొట్టాయి. "దొరికెనె మనము పార్థసారధి కోరికేమి" ఇత్యాదులు యింకా అనేకరవి రెక్కలిప్పుతున్నాయి యీ రామాయణ పాటలు అందులోనుంచి తొలగింపేస్తే గ్రంథాశయం నెరవేరుతుంది.

## స్వీకారం

శ్రీ కె. ఎ. పద్మనాభంగారి సంపాదకత్వాన చెన్నపట్నంనుండి స్వాతంత్ర్యదినం మొదలు ఆంగ్లంలో ప్రచురించబడుతున్న "హిందూ టైమ్" అను వారపత్రిక మా కార్యాలయం చేరింది. నామాన్య ప్రజావిషయాలకు యిందు ప్రత్యేకస్థానం, పంచిక అంద చందాలతో రమ్యంగావుంటి. చిరపత్రిక వాంఛగదాం.


D. C. M. 80.




మీరే పరీక్షచేసి చూడండి. మీ భూమికి డి. సి. యమ్. సూపరుఫాస్‌ఫేట్లు వేసి మీ చెరకుపంట ఎంత బాగా పెరుగుతుందో, ఎంతత్వరగా పక్వానికి వస్తుందో గమనించండి. ఏటేటా పండించడంవలన భూమినుండిపోయే సారాన్ని డి. సి. యమ్. సూపరు ఫాస్‌ఫేట్లు తిరిగి లభింపచేస్తవి,

మీ భూమిని సారవంతంగా చేయటానికే

డిసిఎమ్

సూపరు ఫాస్‌ఫేట్లు

డి. సి. యమ్. సూపరు ఫాస్‌ఫేట్లు అత్యుత్తమమైన ఎరువులేకాక, వరి, గోధుమ, టీ కాఫీ, పొగాకు, రబ్బరు, చెరకు, బంగాళాదుంపలు, పళ్ళు, కూరగాయలు, జనప, జొన్న మొదలైనవి పండే పంటభూములకు ముఖ్యంగా పనికివస్తవి.

మీ భూమిని సారవంతంగా చేయటానికి డి. సి. యమ్. సూపరుఫాస్‌ఫేట్లు,
సూపర్ ఫాస్‌ఫేట్ల ప్రయోజనాలు, వెలలు మొదలైన వివారాలకు
డి. సి. ఎమ్. కెమికల్‌వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫ్‌ఘర్‌రోడ్డు, ఢిల్లీ.

# DANCE

**( A FEAST OF ENCHANTING GLEAMS OF INDIAN ART )**

## by

## TRAVANCORE SISTERS

( శ్రీ కస్తూరిదేవి విద్యాలయ సహాయార్థం )

మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారి అధ్యక్షతన

# భరతనాట్యం

( తిరువాన్కూరు సోదరీమణులు )

లలిత, పద్మిని, రాగిణులచే



## 4-9-47

రాత్రి

నెల్లూరు వినాయకలో

★

భారతదేశంలోని పెక్కు కేంద్రాలలో తిరువాన్కూరు సోదరీమణులు తమ నాట్యకళా నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షక లోకాన్ని ఆనంద జలధుల్లో ముంచి తేల్చారు—

★

సామాన్యులు మొదలు ప్రముఖులవరకూ యీ నవనవోన్మేషమైన నాట్యభంగిమల్ని చూచి మైమరచిపోయి, అభినందనల్ని కురిపించారు —

★

నెల్లూరి రసజ్ఞులకూ — పండితులకూ — పామరులకూ ఇదొక అసామాన్యమైన అవకాశం—

జాతీయ కళా పర్వదినం. కన్నులకొకతియ్యనివిందు—

—— రండి ——

కస్తూరీదేవి విద్యాలయాన్ని ప్రోత్సహించండి

స్త్రీలకు ప్రత్యేకం

రేట్లు : రు 25, రు 10, రు 5 లు ★

మొదటి రెండవ తరగతుల సీట్లకు నంబర్లు వేయబడును.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Dandurari St. & 99 Thippatajurari St. Nellore.

